ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.03.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ ఆసియాలో ఘర్షణల ప్రభావం నుంచి మన దేశ పౌరులను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశించారు. దేశవ్యాప్తంగా నిత్యావసర ఇంధనాలకు ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

2. అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ పత్రాల దాఖలు ఈ సాయంత్రంతో ముగియనుంది.

3. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు కీలకమైన క్రిటికల్ మినేరల్స్ బ్లాకుల 7వ విడత వేలాన్ని ప్రారంభించనున్నారు.

4. అమెరికా, ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తే, హార్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది.

**PM-CCS MEETING:**

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్ ఎరువుల రంగాలలోని పరిస్థితిని సమీక్షించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో ఒక ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, స్థిరమైన రవాణా ఏర్పాట్లు సమర్థవంతమైన పంపిణీని నిర్ధారించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు.. పశ్చిమ ఆసియా ఘర్షణలు నిరంతరం మారుతున్న పరిస్థితులకు నిదర్శనమని, దీనివల్ల ప్రపంచం మొత్తం ఏదో ఒక రూపంలో ప్రభావితమవుతోందని మోదీ అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, ఈ ఘర్షణల ప్రభావం నుండి పౌరులను రక్షించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

పౌరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు ప్రభుత్వంలోని అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని ప్రధాన మంత్రి ఆదేశించారు. ముఖ్యమైన నిత్యావసర వస్తువుల నల్లబజారు, అక్రమ నిల్వలు జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో సరైన సమన్వయం ఉండాలని ఆయన కోరారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసికట్టుగా పనిచేసేలా మంత్రులు, కార్యదర్శులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి ఆదేశించారు. అన్ని భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరుపుతూ రంగాల వారీగా గ్రూపులు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో క్యాబినెట్ కార్యదర్శి డాక్టర్ టి వి సోమనాథన్ ప్రపంచ పరిస్థితులు, ఇప్పటివరకు తీసుకున్న ఉపశమన చర్యలతో పాటు సంబంధిత మంత్రిత్వ శాఖలు, విభాగాలు ప్రణాళిక చేస్తున్న అంశాలపై సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. వ్యవసాయం, ఎరువులు, ఆహార భద్రత, పెట్రోలియం, విద్యుత్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఎగుమతిదారులు, షిప్పింగ్, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సరఫరా గొలుసులతో పాటు అన్ని ప్రభావిత రంగాలపై పడే అంచనా ప్రభావం, దానిని ఎదుర్కోవడానికి తీసుకున్న చర్యలపై చర్చించారు. దీనితో పాటు, దేశంలోని మొత్తం స్థూల ఆర్థిక ముఖచిత్రం, భవిష్యత్తులో తీసుకోవలసిన మరిన్ని చర్యలపై కూడా చర్చలు జరిగాయి. ఆహారం, ఇంధనం మరియు విద్యుత్ భద్రతతో సహా సామాన్యుడి అత్యవసర అవసరాల లభ్యతపై ఈ సమావేశంలో సమగ్ర అంచనా వేశారు. నిత్యావసరాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలపై సమావేశంలో చర్చించారు. రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్, పెట్రోకెమికల్స్, ఇతర పారిశ్రామిక రంగాలకు అవసరమైన దిగుమతుల వనరులను వైవిధ్యపరచడానికి తీసుకున్న పలు చర్యలపై చర్చించారు, అలాగే భారతీయ వస్తువులను ప్రోత్సహించడానికి సమీప భవిష్యత్తులో కొత్త ఎగుమతి గమ్యస్థానాలను అభివృద్ధి చేయనున్నారు. వేర్వేరు మంత్రిత్వ శాఖలు ప్రతిపాదించిన పలు చర్యలను రాబోయే రోజుల్లో అన్ని భాగస్వామ్య పక్షాలతో సంప్రదించిన తర్వాత సిద్ధం చేసి అమలు చేయనున్నట్లు అధికారిక ప్రకటన తెలిపింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్

ఎస్ జైశంకర్, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పెట్రోలియం సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, రసాయనాలు ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**NSD**

## GOVT-WEST ASIA

దేశ వ్యాప్తంగా నిత్యావసర ఇంధనాలకు ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. చమురు శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, పెట్రోల్ డీజిల్ తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. రిటైల్ అవుట్‌లెట్లలో ఎక్కడా కొరత ఉన్నట్లు నివేదికలు రాలేదు. వంటగ్యాస్ సిలిండర్ల సరఫరా సాధారణంగానే సాగుతోందని, ఆందోళనతో ముందస్తుగా బుక్ చేసుకోవడం తగ్గిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రాలకు కమర్షియల్ ఎల్‌పీజీ కేటాయింపులను ప్రభుత్వం పెంచిందని, విద్యా సంస్థలు ఆసుపత్రులతో సహా కీలక రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంది. అలాగే, PNG కనెక్షన్ల విస్తరణను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించింది. గృహ వాణిజ్య వినియోగదారులకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లను సులభతరం చేయాలని రాష్ట్రాలకు సూచించింది. ఎల్‌పీజీ అక్రమ నిల్వలు, నల్లబజారు ను అరికట్టడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో దాడులు కొనసాగుతున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**NOMINATIONS-ASSEMBLY POLLS:**

అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ పత్రాల దాఖలు రేపు సాయంత్రంతో ముగియనుంది. ఈ రెండు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతంలో వచ్చే నెల 9వ తేదీన ఒకే దశలో పోలింగ్ జరగనుంది. నామినేషన్ పత్రాల పరిశీలన మంగళవారం జరుగుతుంది. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు మార్చి 26 చివరి తేదీ. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ నిర్వహించబడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23 29 తేదీల్లో

రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్ మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 30న విడుదలవుతుంది. పశ్చిమ బెంగాల్ రెండో దశ పోలింగ్ నోటిఫికేషన్ ఏప్రిల్ 2న జారీ చేయబడుతుంది. మొత్తం నాలుగు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన జరుగుతుంది. అస్సాంలోని 126 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం మే 20తో, కేరళలోని 140 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగుస్తుంది. పుదుచ్చేరిలోని 30 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం జూన్ 15తో పూర్తి కానుంది. తమిళనాడులోని 234 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం మే 10తో ముగియనుండగా, పశ్చిమ బెంగాల్‌లోని 294 మంది సభ్యుల శాసనసభ పదవీకాలం మే 7తో ముగుస్తుంది.

**NSD**

**PARLIAMENT TODAY**:

కేంద్ర ఆర్థిక కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లు, 2026ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లు లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్‌షిప్ యాక్ట్, 2008, కంపెనీల చట్టం, 2013 లను సవరించడానికి ఉద్దేశించబడింది. దీనితో పాటు, 2026-2027 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే ఫైనాన్స్ బిల్లు 2026 కూడా పరిశీలన ఆమోదం కోసం ఈ రోజు సభ యొక్క ఎజెండాలో చేర్చబడింది. రాజ్యసభలో ఈ రోజు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ బిల్లు, 2026ను ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలలో గ్రూప్-ఏ జనరల్ డ్యూటీ అధికారులు ఇతర అధికారుల నియామకాలు, సేవా నిబంధనలు ఈ బలగాలకు సంబంధించిన ఇతర సాధారణ నిబంధనలను క్రమబద్ధీకరించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. వీటితో పాటు, అప్రాప్రియేషన్ బిల్లు, 2026 కూడా పరిశీలన ఆమోదం కొరకు ఈరోజు సభ ఎజెండాలో ఉంది. 2026-27 ఆర్థిక సంవత్సరపు సేవల కోసం భారత కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి నిర్దిష్ట మొత్తాల చెల్లింపులు వినియోగానికి అధికారం ఇవ్వడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఈ బిల్లును లోక్‌సభ

ఇప్పటికే ఆమోదించింది.

**NSD**

**MINES AUCTION**:

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు కీలకమైన క్రిటికల్ మినేరల్స్ బ్లాకుల 7వ విడత వేలాన్ని ప్రారంభించనున్నారు. ఈ 7వ విడతలో మైనింగ్ లీజు కాంపోజిట్ లైసెన్స్ కింద పలు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న 19 బ్లాకులను వేలం వేయనున్నారు. స్వచ్ఛమైన ఇంధనం, అత్యాధునిక సాంకేతికతలు, ఎరువులు వ్యూహాత్మక పరిశ్రమల వంటి రంగాలకు అవసరమైన విభిన్న రకాల ఖనిజాలు ఈ బ్లాకులలో ఉన్నాయి. పారదర్శకమైన రెండు దశల అసెండింగ్ ఫార్వర్డ్ వేలం ప్రక్రియ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ వేలం నిర్వహించబడుతుందని గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో అత్యధిక శాతం ఖనిజ విలువను కోట్ చేసిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ఎంపిక చేస్తారు. మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఆరు విడతల వేలాలను ప్రారంభించిందని, అందులో ఇప్పటికే 46 కీలకమైన వ్యూహాత్మక ఖనిజ బ్లాకులను వేలం వేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**EVE IMD WEATHER**:

రాబోయే రెండు రోజుల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన తుఫానులు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, రాయలసీమ, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్ సిక్కింలలో కూడా ఇటువంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు కేరళ, మాహే, కొంకణ్ గోవాలలో వేడి తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే 5 రోజుల్లో మధ్య భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని కూడా అంచనా వేసింది.

**NSD**

**SC-PRISON CONDITIONS:**

అనుమతించబడిన ఖైదీల సామర్థ్యం జైళ్లలో రద్దీని తగ్గించడానికి తీసుకున్న చర్యలతో సహా జైళ్ల పరిస్థితులపై తాజా గణాంకాలను మే 18 నాటికి సమర్పించాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. మహిళా జైళ్ల సంఖ్య, అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలు  మహిళా ఖైదీలతో పాటు నివసిస్తున్న పిల్లల విద్య, సంక్షేమం కోసం తీసుకున్న చర్యల వివరాలను కూడా సమర్పించాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా లతో కూడిన ధర్మాసనం ఇటీవలి ఉత్తర్వుల్లో కోరింది.

**NSD**

**IRAN – HORMUZ**:

అమెరికా ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తే, హార్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ధ్వంసమైన ఇరాన్ విద్యుత్ కేంద్రాలను పునర్నిర్మించే వరకు హార్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని, తిరిగి తెరవబోమని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) ఒక ప్రకటనలో తెలిపింది. ఒకవేళ ఇరాన్ 48 గంటల్లోగా హార్ముజ్ జలసంధిని తెరవకపోతే, ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రంతో సహా వివిధ విద్యుత్ కేంద్రాలపై అమెరికా దాడులు చేసి నాశనం చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఐఆర్జీసీ ఈ ప్రకటన చేసింది. ఇరాన్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటే, ఈ ప్రాంతంలోని కీలకమైన సదుపాయాలు "కోలుకోలేని విధంగా ధ్వంసం" కాగలవని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఖేర్ ఖాలిబాఫ్ కూడా హెచ్చరించారు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికాతో సంబంధం ఉన్న ఇంధన, సాంకేతిక నీటి మౌలిక సదుపాయాలను తాము లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ సైనిక అధికారులు కూడా తెలిపారు. హార్ముజ్ జలసంధి అనేది ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన నౌకాయాన మార్గాలలో ఒకటి, ఇది ప్రపంచ చమురు గ్యాస్ సరఫరాలో ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఫిబ్రవరి 28న ఈ కీలకమైన ఇంధన సరఫరా మార్గాన్ని ఇరాన్ మూసివేసింది. ఈ ఇరుకైన జలమార్గంలో ఏర్పడిన అంతరాయాల వల్ల అప్పటికే ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలను నిలిచిపోవడంతో, ఇంధన ధరలు పెరిగి, ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తున్నాయి.

**NSD**

**SHUKLA MP-I 23.03.2026**

**PM-CCS MEETING**

Prime Minister Narendra Modi chaired a meeting of the Cabinet Committee on Security yesterday to review the situation and mitigating measures in the context of ongoing West Asia Conflict. Mr Modi said, the conflict is an evolving situation and the entire world is affected in some form. He said, in such a situation, all efforts must be made to safeguard the citizens from the impact of this conflict. The Prime Minister instructed that all arms of government should work together to ensure least inconvenience to the citizens. He also asked for proper coordination with state governments to ensure no black-marketing and hoarding of important commodities. The Prime Minister directed for creation of a group of ministers and secretaries to work dedicatedly in a whole of government approach. He also instructed for sectoral groups to work in consultation with all stakeholders.

**CB/ANAND/0400**

**SWATI EP-I 22/03/2026**

**PM-WEST ASIA MEETING**

Prime Minister Narendra Modi today chaired a high-level meeting to review the situation in the petroleum, crude oil, gas, power, and fertiliser sectors amid the evolving West Asia situation. The meeting held in New Delhi focused on ensuring uninterrupted supply, stable logistics, and efficient distribution across the country. Defence Minister Rajnath Singh, Union Home Minister Amit Shah, Finance Minister Nirmala Sitharaman, External Affairs Minister Dr S Jaishankar, Agriculture Minister Shivraj Singh Chouhan, Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri, Commerce and Industry Minister Piyush Goyal, Chemicals and Fertlizers Minister JP Nadda, Civil Aviation Minister K Rammohan Naidu, Power Minister Manohar Lal and Information and Broadcasting Minister Ashwini Vaishnaw were among those who attended the meeting.

**<><><>ANAND/AMAN/1730**

**SWATI EP-I 22.03.2026**

**NEW GOVT-WEST ASIA- V/C**

The government has reassured that there is no shortage of essential fuels across the country, with oil refineries operating at high capacity and

adequate stocks of petrol and diesel available. No shortages have been reported at retail outlets. More from our correspondent:

**V/C- AMAN-ENG HIN**

The government has taken important steps to ensure stable availability of petroleum products and LPG across the country. The Ministry of Petroleum and Natural Gas said delivery of domestic LPG cylinders remains normal and panic bookings have declined. It added that the government has increased commercial LPG allocation to states, with priority given to key sectors, including educational institutions and hospitals, and is promoting the expansion of PNG connections. States have been advised to facilitate new PNG connections for domestic and commercial consumers. The ministry said raids are ongoing across states and Union Territories to curb LPG hoarding and black marketing. Meanwhile, the Ministry of Ports, Shipping and Waterways said it is closely monitoring shipping movements, port operations and the safety of Indian seafarers to ensure continuity of maritime trade. It noted that over 547 Indian seafarers have been safely repatriated, including 13 in the past 24 hours. The Ministry of External Affairs said it is closely tracking developments in the Gulf and West Asia region, with a focus on the safety and welfare of Indian nationals. Aman Yadav, Akashvani News, Delhi

**<><><>AMAN/2005 HRS**

**SHUKLA MP-I 23.03.2026**
**NOMINATIONS-ASSEMBLY POLLS**

The filing of nomination papers for assembly elections in Assam, Keralam and Puducherry will end today. Polling in the two states and the Union Territory will be held in a single phase on 9th of next month. The scrutiny of nomination papers will be taken up tomorrow. Last date for withdrawal of candidature is 26th of March. In Tamil Nadu, voting will take place in a single phase on 23rd of April. In West Bengal, voting will be conducted in two phases on 23rd and 29th of April. The notification for Tamil Nadu and for the first phase of Assembly polls in West Bengal will be issued on 30th of this month. Notification for the second phase of polling in West Bengal will be issued on 2nd of April. Counting of votes for all four states and the Union Territory will be held on the 4th of May. The term of 126-member Assam Assembly will end on 20th of May, while that of 140-

member Keralam Assembly on 23rd of May. The 30-member Puducherry Assembly will complete its term on 15th of June. The term of the 234-member Tamil Nadu Assembly will end on 10th of May, while that of 294-member West Bengal Assembly on 7th of May.

**CB/ECI WEBSITE/0419**

**SHUKLA MP-I 23.03.2026**

**PARLIAMENT TODAY**

Union Minister for Finance and Corporate Affairs Nirmala Sitharaman is scheduled to introduce the Corporate Laws (Amendment) Bill, 2026 in the Lok Sabha today. The Bill seeks to amend the Limited Liability Partnership Act, 2008 and the Companies Act, 2013. Besides, the Finance Bill 2026 is also listed in today's business of the House for consideration and passing. The Bill proposes to give effect to the financial proposals of the Central Government for the financial year 2026-2027. In the Rajya Sabha today, Union Home Minister Amit Shah is scheduled to introduce the Central Armed Police Forces (General Administration) Bill, 2026. The Bill seeks to regulate the general rules governing the recruitment and conditions of service of Group A General Duty Officers and other officers in the Central Armed Police Forces and other rules regarding these Forces. In addition to it, the Appropriation (No. 2) Bill, 2026 is also listed in the today's business of the House for consideration and return. The Bill seeks to authorise payment and appropriation of certain sums from and out of the Consolidated Fund of India for the services of the financial year 2026-27.The Lok Sabha has already passed this legislation.

**CB/ANAND/0348**

**SHUKLA MP-I 23.03.2026**

**MINES AUCTION**

Union Coal and Mines Minister G. Kishan Reddy will launch the 7th Tranche of Auction of Critical and Strategic Mineral Blocks today. The 7$^{th}$ Tranche will offer 19 blocks across several States under Mining Lease and Composite Licence. These blocks comprise a diverse basket of minerals essential for sectors such as clean energy, advanced technologies, fertilizers and strategic industries. Ministry of Mines said that auction will be conducted online through a transparent two-stage ascending forward auction process, wherein the successful bidder will be selected based on the highest percentage of value of mineral dispatched quoted. It noted that as of now the Ministry has launched six tranches of auctions, with 46

critical and strategic mineral blocks already auctioned.

**CB/PRIYA/0402**

**SWATI EP-I 22.03.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Coastal Andhra Pradesh, Madhya Maharashtra, Marathwada and Uttarakhand during the next two days. IMD said that similar conditions are likely to prevail over East Rajasthan, Himachal Pradesh, Rayalaseema, Sub Himalayan West Bengal and Sikkim. The Met Department has predicted hot and humid weather conditions over Kerala, Mahe, Konkan and Goa tomorrow. It has also forecast a gradual rise in maximum temperatures by 3 to 5 degree celsius over Central India during the next 5 days.

**SC-PRISON CONDITIONS**

The Supreme Court has directed all states and Union Territories to submit updated data on prison conditions by 18th of May, including sanctioned capacity and steps taken to address overcrowding. A bench of Justice Vikram Nath and Justice Sandeep Mehta in a recent order also sought details on the number of women’s prisons and the facilities available, including measures for the education and welfare of children living with female inmates. The direction followed submissions by senior advocate Gaurav Agrawal, acting as amicus curiae in a suo motu case on prison conditions, who noted that the existing data was from 2023. The court said the updated information must reflect the position as of 1st of this month, with detailed jail-wise occupancy figures. The matter is scheduled for hearing on 26th May.

**IRAN - HORMUZ**

Iran has threatened to completely close Strait of Hormuz if US attacks Iranian power plants. In a statement, Iran’s Islamic Revolutionary Guard Corps (IRGC) said that the Strait of Hormuz will be completely closed and will not be opened until destroyed Iranian power plants are rebuilt. The IRGC’s statement comes after US President Donald Trump warned that if Iran does not open the Strait of Hormuz within 48 hours,

America will hit and obliterate various Iranian power plants, starting with the biggest one first. Iranian Parliament Speaker, Mohammad Baqer Qalibaf, also warned that if Tehran's infrastructure is targeted, then key facilities across the region could be "irreversibly destroyed." Iranian military officials also said they could target US-linked energy, technology and water infrastructure in the Gulf. The Strait of Hormuz is one of the world's most important shipping routes, carrying a large share of global oil and gas supplies. Iran shut the vital energy supply route on February 28. Disruptions in this narrow waterway have already choked tanker movement, pushed up fuel prices and shaken global markets.